**PRESS MONITOR**

Publication : Nava Telangana
Edition : Hyderabad
Date : February 22, 2017

# మార్కెట్లోకి రిమోట్ ఎయిర్‌కూలర్లు



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ శానిటరీవేర్ ఉత్పత్తుల తయారీ సంస్థ హెచ్ఎస్ఐఎల్ మార్కెట్లోకి ఎయిర్ కూలర్లను సోమవారం దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. హిందూవేర్ స్నోరెస్ట్ పేరుతో 14 మోడళ్లలో ఈ నూతన ఉత్పత్తులను ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సోమానీ ఆవిష్కరించారు. ఎలక్ట్రానిక్ కంట్రోల్‌తో పాటు రిమోట్ కంట్రోల్‌తో వీటిని వాడుకొనేందుకు వీలుగా వీటిని సంస్థ రూపొందించింది. ఇంట్లోని గోడల రంగులకు అనుగుణంగా కూలర్ల ప్యానల్స్ మార్చుకొనే వెసులుబాటును సంస్థ అందించనుంది. వీటి ధరలను రూ.8990 నుంచి రూ.17,990గా నిర్ణయించింది.